# మీ వినియోగదారుని తెలుసుకోండి (KYC)
# తరచుగా అడగబడే ప్రశ్నలు (FAQ)

## 1. KYC అంటే ఏమిటి?

మీ వినియోగదారుని తెలుసుకోండి (KYC) అనేది వినియోగదారుని గుర్తింపు ప్రక్రియ కొరకు ఉపయోగించే పదం. బ్యాంకులు తమ వినియోగదారులతో వ్యాపార లావాదేవీలు నిర్వహించడానికి వారి వివరాలను, సంబంధిత సమాచారాన్ని తెలుసుకోవాలన్నదే KYC ముఖ్యోద్దేశ్యం. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు చోరీ, మోసాలు, మనీ లాండరింగ్ మరియు తీవ్రవాద దాడులను నివారించేందుకు మరియు బ్యాంకు, వినియోగదారుల మధ్య పరస్పర అవగాహన ఏర్పడేందుకు KYC యొక్క ఆవశ్యకత విశేషంగా పెరుగుతోంది.

## 2. మనీ లాండరింగ్ అంటే ఏమిటి?

అక్రమపద్ధతులలో ఆర్జించిన సొమ్మును చట్టబద్ధ మార్గాలలో సంపాదించినట్లు మార్చి చూపించే ప్రయత్నాన్ని మనీ లాండరింగ్ అంటారు. ప్రపంచవ్యాప్తంగా నేరసామ్రాజ్యంలో డ్రగ్స్ / ఆయుధ రవాణా, తీవ్రవాదం, ఆర్థిక నేరాలకు మనీ లాండరింగ్ అవలంబించడం జరుగుతోంది. చట్టవ్యతిరేక ఆర్థిక ప్రయోజనాలన్నీ మనీ లాండరింగ్ కు దారితీస్తాయి.

## 3. KYC పై భారతీయ రిజర్వ్ బ్యాంక్ మార్గదర్శకాలు

KYC పై మార్గదర్శకాలననుసరించి బ్యాంకులన్నీ ఏదైనా ఖాతా ప్రారంభించే ముందు తమ వినియోగదారుల పూర్తి వివరాలను తెలుసుకొని ఉండవలెను. ఈ విధానం ద్వారా బ్యాంకు తమ వినియోగదారుల నిజ గుర్తింపును ధృవీకరించుకునేందుకు వీలుకలుగుతుంది. అంతేకాక ఈ నిబంధనలు వినియోగదారుల కష్టార్జితాన్ని సైతం కాపాడేందుకు దోహదపడతాయి.

బ్యాంకులు ఉద్దేశ్యపూర్వకంగా గానీ లేదా అనుకోకుండా గానీ నేరస్థుల మనీ లాండరింగ్ కార్యకలాపాలకు ఉపయోగపడకుండా నివారించడమే KYC మార్గదర్శకాల ముఖ్యోద్దేశ్యం.

## 4. KYC పై బ్యాంక్ విధానం

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం మేము రూపొందించిన KYC విధానాన్ననుసరించి ఈ దిగువ డాక్యుమెంట్లు వినియోగదారుల గుర్తింపు మరియు చిరునామా ధృవీకరణ పత్రాలుగా అంగీకరించబడతాయి.

| గుర్తింపు ధృవీకరణ<br>ఈ క్రింది వాటిలో ఏదైనా ఒకటి | చిరునామా ధృవీకరణ<br>ఈ క్రింది వాటిలో ఏదైనా ఒకటి |
|---|---|
| పాస్ పోర్ట్ | 1. తాజా విద్యుత్ బిల్* |
| పాన్ కార్డ్ | 2. తాజా టెలిఫోన్ బిల్* |
| శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ | 3. ఏదైనా గుర్తింపు పొందిన పబ్లిక్ అధారిటీచే లేఖ |
| ఓటర్ ఐడి కార్డ్ | 4. యజమాన్య సంస్థ నుండి లేఖ (బ్యాంకు సంతృప్తి మేరకు) |
| బ్యాంకు వద్ద ఖాతా కలిగిన ప్రముఖ సంస్థలచే జారీ చేయబడిన ఉద్యోగి ఐడి కార్డ్ / లేఖ | 5. బ్యాంకు ఖాతా స్టేట్ మెంట్ / పాస్ బుక్<br>(6 నెలలకు మించనిదై ఉండవలెను మరియు బ్యాంకు అధికారులచే సంతకం చేయబడి ధృవీకరించబడి ఉండవలెను.) |

* (6 నెలలకు మించనిదై ఉండవలెను.)

ఇది అంగీకరించబడే అర్హతలున్న ధృవీకరణ పత్రాల జాబితా, సందర్భాన్ననుసరించి ఈ అర్హతలు కలిగిన పత్రాలను బ్యాంకు పరిశీలించవచ్చును.)

## 5. వినియోగదారుని అంగీకార నిర్దేశితాలు ఏమిటి?

ఖాతా ప్రారంభించుటకు బ్యాంకు పాటించే సాధారణ మార్గదర్శకాలను వినియోగదారుని అంగీకార నిర్దేశితాలు అంటారు. గుర్తుతెలియని పేర్లమీద లేదా ఊహాజనిత / బినామీ పేర్లమీద మరియు బ్యాంకుతో గల అనుబంధానికి ముప్పు వాటిల్లే విధంగా ఏ విధమైన ఖాతాలు ప్రారంభించబడవు. సంతృప్తికర KYC సమాచారం / పత్రాలు అందించని పక్షంలో బ్యాంకు ఏ ఖాతానైనా ప్రారంభించుటకు (ఖాతా ప్రారంభించదలచిన వినియోగదారునికి) లేదా ప్రస్తుత వినియోగదారునితో అనుబంధాన్ని రద్దు చేసుకొనుటకు అధికారం కలిగిఉంటుంది.

వ్యక్తిగత వినియోగదారులు 700 కన్నా తక్కువ CIBIL రేటింగ్ కలిగిఉన్నచో బ్యాంకుకు చెక్ బుక్ సదుపాయాన్ని తిరస్కరించే అధికారం కలదు. అయితే నగదు డిపాజిట్, నగదు విత్ డ్రాయల్, చెక్ డిపాజిట్, ATM, ECS/ NEFT/RTGS క్రెడిట్ల వంటి ఇతర సదుపాయాలు అందుబాటులో ఉంటాయి.

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్దేశించిన KYC మార్గదర్శకాల ప్రకారం బ్యాంకులు తమ వినియోగదారుల నుండి మూడు ధృవీకరణ పత్రాలను సేకరించవలసి ఉంది. అవి:

ఎ) ఫొటోగ్రాఫ్

బి) గుర్తింపు ధృవీకరణ

సి) ప్రస్తుత చిరునామా ధృవీకరణ

## 6. వినియోగదారుని గుర్తింపు ప్రక్రియ అంటే ఏమిటి?

KYC పత్రాలను విశ్వసనీయ అసలు పత్రాల ద్వారా వినియోగదారుని యొక్క అతని/ఆమె గుర్తింపుతో సరిపోల్చడాన్ని వినియోగదారుల గుర్తింపు ప్రక్రియ అంటారు.

## 7. వినియోగదారుని ప్రొఫైల్ అంటే ఏమిటి?

వినియోగదారుని ప్రొఫైల్ లో సదరు వినియోగదారుని యొక్క పేరు, చిరునామా, విద్యార్హతలు, వైవాహిక స్థితి వంటి వ్యక్తిగత వివరాలు, వ్యాపార లేదా వృత్తి లక్షణాలు, ఆదాయ స్థాయి, ఆదాయ ఆధారం, ఆస్తుల వివరాలు, ఖాతా ప్రారంభించడానికి గల కారణం, నెలలో అంచనా లావాదేవీలు, లావాదేవీల సంఖ్య, నెలలో నగదు లావాదేవీల సంఖ్య మరియు మొత్తం వంటి వివరాలు కలిగిఉంటాయి. ఈ సమాచారం వినియోగదారుని అవసరాలను గ్రహించడంలో మరియు వినియోగదారుని కార్యకలాపాల ఆధారంగా లావాదేవీలను పోల్చడానికి బ్యాంకుకు ఉపకరిస్తాయి.

## 8. వినియోగదారుని ఖాతా యొక్క రిస్క్ వర్గీకరణ అంటే ఏమిటి?

వినియోగదారుని ప్రొఫైల్ లో ఉండే రిస్క్ ఫ్యాక్టర్ల ఆధారంగా ఖాతాలను 'అధిక రిస్క్', 'మధ్యస్థ రిస్క్' మరియు 'కనిష్ట రిస్క్' కలిగిన వాటిగా వర్గీకరించాలని భారతీయ రిజర్వ్ బ్యాంక్ నిర్దేశించిన "KYC" నిబంధనలు సూచిస్తున్నాయి. దీనివలన లావాదేవీలను నిరంతరం పర్యవేక్షించడానికి మరియు సందేహాల నివారణకు అవసరమైన పరిశీలనలు చేపట్టేందుకు వీలవుతుంది.

## 9. ఖాతాల క్రమానుగత సమీక్ష మరియు తాజా KYC డాక్యుమెంట్ల అందజేత

భారతీయ రిజర్వ్ బ్యాంక్ నిర్దేశితాల ప్రకారం రిస్క్ వర్గీకరణ ఆధారంగా ప్రతి ఖాతా నిర్దిష్ట కాలవ్యవధులలో సమీక్షించబడవలెను. సమీక్ష జరిగిన ప్రతిసారీ లేదా ఖాతా ప్రవర్తననుసరించి ప్రస్తుత వినియోగదారుల నుండి అదనపు సమాచారం అవసరమని బ్యాంకు భావించిన ప్రతిసారీ తాజా KYC డాక్యుమెంట్లను సమర్పించవలెను. అంతేకాక కొన్నిసార్లు సిగ్నేటరీలు, మాండేట్ హోల్డర్లు, బెనిఫిషియల్ ఓనర్లు మొదలగు విషయాలలో మార్పులు సంభవించినప్పుడు సైతం అవసరపడుతుంది. ఖాతాదారులు కాని వ్యక్తుల విషయంలో వారు అధిక విలువ గల డ్రాఫ్టులు, జమలు వంటి కార్యకలాపాలు చేసేందుకు బ్యాంకును సంప్రదించినప్పుడు KYC డాక్యుమెంట్లు అవసరం.

## 10. చిన్న మదుపుదారులకు KYC ఆవశ్యకత నుండి మినహాయింపు

చిన్న మదుపుదారులైన ఖాతాదారులకు భారతీయ రిజర్వ్ బ్యాంక్ KYC విధానాన్ని సులభతరం చేసింది. ఇది బ్యాంకులో తమ ఖాతాలన్నిటిలో కలిపి ₹. 50,000 కన్నా తక్కువ మొత్తంలో నిల్వ చేసుకోదలచిన వినియోగదారులకు వర్తిస్తుంది. ఈ ఖాతాలన్నిటిలో మొత్తం క్రెడిట్లు సంవత్సరానికి ₹. 1 లక్ష మించరాదు. ఇట్టి సందర్భాలలో అవసరమైన KYC డాక్యుమెంట్లు సమర్పించలేని వినియోగదారులకు పూర్తి KYC ప్రక్రియ వర్తించే ప్రస్తుత ఖాతాదారుచే పరిచయం చేయబడితే సరిపోతుంది. ఖాతాతెరవదలచిన వినియోగదారు యొక్క ఫొటోగ్రాఫ్ మరియు చిరునామాను పరిచయం చేయు వ్యక్తి ధృవీకరించవలసి ఉంటుంది. బ్యాంకు అందుబాటులో ఉన్నచో వినియోగదారుని యొక్క గుర్తింపు మరియు చిరునామా పత్రాలను అంగీకరించవచ్చు.

బ్యాంకువద్ద గల అతను/ఆమెకు గల మొత్తం ఖాతాలన్నిటిలో నిల్వ మొత్తం ₹. 50,000 దాటినా లేదా ఒక సంవత్సరంలో ఖాతాలో గల మొత్తం క్రెడిట్ ₹. 1 లక్ష దాటినా సదరు వినియోగదారుడు బ్యాంకులో కార్యకలాపాలను కొనసాగించవలెనన్నచో పూర్తి KYC విధానాలను పాటించవలసి ఉంటుంది.

## 11. నగదు లావాదేవీల పరిమితి మరియు పర్యవేక్షణపై భారతీయ రిజర్వ్ బ్యాంక్ నిర్దేశితాలు

ఈ నిర్దేశితాలు KYC సూత్రాలలో భాగంగా ఉంటాయి

₹. 50,000 మరియు ఆపై మొత్తాలకు బ్యాంకులు జారీ చేసే ట్రావెలర్స్ చెక్కులు, డిమాండ్ డ్రాఫ్టులు, మెయిల్ ట్రాన్స్ ఫర్లు మరియు టెలిగ్రాఫిక్ ట్రాన్స్ ఫర్లు కేవలం ఖాతాదారుని ఖాతాకు డెబిట్ చేయబడవలెను లేదా చెక్కులపై జారీచేయవలెను, నగదుపై జారీ చేయరాదు.

₹. 50,000 మరియు ఆపై మొత్తాలకు సంబంధించిన డిమాండ్ డ్రాఫ్ట్ లు, మెయిల్ ట్రాన్స్ ఫర్లు, ట్రావెలర్ చెక్కులు కేవలం ఖాతాదారుని ఖాతాకు క్రెడిట్ చేయబడవలెను లేదా ఇతర బ్యాంకింగ్ ఛానెళ్ళ ద్వారా స్వీకరించవలెను తప్ప నగదు రూపంలో కాదు.

అంతేకాక ₹. 50,000/- విలువ దాటిన నగదు లావాదేవీలకు పర్మనెంట్ అకౌంట్ నంబర్ (పాన్) ను దరఖాస్తుపై నమోదు చేయవలెను. ఖాతాదారులు కానివారు లావాదేవీ నిర్వహించు సమయంలో పాన్ కార్డ్ యొక్క కాపీను అందజేయవలెను.

ఒక నెలలో ₹. 10లక్షలు ఆపై విలువగల మొత్తాలకు జరిగే లావాదేవీలను బ్యాంకులు

నిశితంగా పరిశీలిస్తాయి. ఈ ఖాతాల వివరాలను నెలవారీ పద్ధతిన భారతప్రభుత్వానికి తెలియజేయవలెను. బ్యాంకు కోరినప్పుడు వినియోగదారులు ఈ లావాదేవీలకు సంబంధించిన సమాచారాన్ని సమర్పించవలెను.

**KYC అనేది బ్యాంకుకు మరియు తన ఖాతాదారులకు భద్రత కల్పించే విధానం.**


బ్యాంక్ ఆఫ్ బహ్రెయిన్ అండ్ కువైట్ బి.ఎస్.సి

Hyderabad : 6-3-550, L.B. భవన్, ఆకాశగంగ, సోమాజిగూడ, హైదరాబాద్ - 500 082
ఫోన్ నం : 2339 8219/20, 2330 5859 ఫ్యాక్స్ : 2339 8218/2337 5977

Mumbai : జాలీమేకర్ ఛాంబర్స్ - II, 225 నారిమన్ పాయింట్, ముంబయ్ - 400 021.
ఫోన్ నం : 022-2282 3698 ఫ్యాక్స్ : 022-2204 4458,2284 1416, ఇమెయిల్ : mumbai@bbkindia.com



బ్యాంక్ ఆఫ్ బహ్రెయిన్ అండ్ కువైట్ బి.ఎస్.సి

Hyderabad : 6-3-550, L.B. భవన్, ఆకాశగంగ, సోమాజిగూడ, హైదరాబాద్ - 500 082
ఫోన్ నం : 2339 8219/20, 2330 5859 ఫ్యాక్స్ : 2339 8218/2337 5977

Mumbai : జాలీమేకర్ ఛాంబర్స్ - II, 225 నారిమన్ పాయింట్, ముంబయ్ - 400 021.
ఫోన్ నం : 022-2282 3698 ఫ్యాక్స్ : 022-2204 4458,2284 1416, ఇమెయిల్ : mumbai@bbkindia.com